సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 సంచిక: 114

పేజీలు: 08 వెల: రూ.2:00

హైదరాబాద్ బుధవారం 22 ఏప్రిల్ 2026

Published from Hyderabad, Vijayawada.


## మోదీ 'ఉగ్రవాది..!!

- తమిళనాడులో ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేదని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే



**చెన్నై,ఏప్రిల్ 21(సాక్ష్యం):** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు మిగతా 5 లో..



## మూడు నెలల్లోగా తేల్చాలి

### ఐఏఎస్ రజత్ అవినీతిపై విచారణ

### కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 21(సాక్ష్యం): తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక మిగతా 2 లో..



## ఎంపీటీసీ, జడ్పీటీసీలకు సిద్ధం కండి

### కాంగ్రెస్ కార్యకర్తలకు దామోదర సూచన

**సంగారెడ్డి,ఏప్రిల్ 21(సాక్ష్యం):** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ మిగతా 2 లో..



## 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు

### తాజా రాజకీయ పరిణామాలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్ 21(సాక్ష్యం): భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని మిగతా 2 లో..

# బదిలీలకు పచ్చజెండా

- ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు
- వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు
- ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ
- రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీ ప్రక్రియ
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఉద్యోగులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ



**హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం):** ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం, వితంతువులు, స్పౌజ్, కొన్ని కేటగిరీల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనగణన విధుల్లో ఉన్న వారికి బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు షెడ్యూలు విడుదలయింది. మిగతా 2 లో..



# కొలిక్కివచ్చేనా?

- అణ్వాయుధాలే ప్రధాన అజెండా
- అణ్వాయుధాలను వదులుకోవాలి
- డీల్ కుదరకపోతే పరిణామాలు
- డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు
- ఇరాన్ సైనిక శక్తి బలహీనమైంది
- మా చర్యలతో బలహీనంగా తెహ్రాన్
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఇరాన్ నాయకత్వంతో కీలక చర్చలు!
- రెండో దఫా చర్చలే చివరి అవకాశం
- మరోమారు శాంతి చర్చలకు ఇరుదేశాలు
- పాకిస్థాన్‌కు జేడీ వాన్స్, ఖలీబాఫ్ బృందం

ఇస్లామాబాద్, ఏప్రిల్21(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితుల్లో అమెరికా స్పష్టమైన ఆధిక్యంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సైనిక సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని, అమె రికా చర్యల వల్ల తెహ్రాన్ బలహీనపడిందని ట్రంప్ అన్నారు. అయితే ఆ పరిస్థితిని కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చూపుతున్నాయని కూడా ఆయన విమర్శించారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదికలో చేసిన పోస్టులో, "మేం యుద్ధంలో చాలా ముందున్నాం. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. కానీ కొన్ని ఫేక్ న్యూస్ మిగతా 5 లో..

## కేరళ బాణసంచా గిడ్డంగిలో భారీ పేలుడు

### 13 మంది మృతి, 30 మందికిపైగా గాయాలు



త్రిసూర్, ఏప్రిల్21(సాక్ష్యం): కేరళలోని త్రిసూర్ జిల్లాలోని బాణసంచా గిడ్డంగిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 13 మృతి చెందగా 30 మందికిపైగా గాయపడ్డారు. ప్రస్తుతం ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని, వారికి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారని కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (కేఎస్‌డీఎంఏ) తెలిపింది. పూరం వేడుక కోసం నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రాల్లో ఈ మిగతా 2 లో..

# ఆర్టీసీ కార్మికుల సమ్మె యధాతథం

### ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం

### మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె



- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ
- ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి
- సమ్మె ఆలోచన విరమించండి
- చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అనివార్యం అయ్యింది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకు వెళుతున్నట్లు జెఎసి ప్రకటించింది. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం కీలక మలుపు తిరిగింది. మిగతా 5 లో..



# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

### నార్వే బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్ 21(సాక్ష్యం):** తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు.

మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు.

'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లక్రైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

## బెంగాల్లో తొలిదశ ప్రచారానికి తెర

- 23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్
- బైక్ ర్యాలీలపై ఇసి నిషేధం విధింపు
- తమిళనాట ముగిసిన ఎన్నికల ప్రచారం
- 23న పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు



**కోల్‌కతా,ఏప్రిల్ 21(సాక్ష్యం):** అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్ సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. తొలిదశ పోలింగ్ ప్రచారపర్వం ముగిసింది. ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది. మిగతా 3 లో..

# విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు

### ఔను.. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

- కేసీఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
- హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
- కావాలనే కేసీఆర్ సభరోజు సభ పెట్టారు
- కురచ బుద్ధి చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం):** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో మిగతా 5 లో..



# సంపాదకీయం

## వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !

భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ల్పం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకుల దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప– అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

## ఎంపీటీసీ, జడ్పీటీసీలకు సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..



సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్దాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

## మూడు నెలల్లోగా తేల్చాలి

మొదటిపేజీ తరువాయి..

విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి తన కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది.౧ ÷వ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటిషనర్ ఆరోపించారు.

# బదిలీలకు పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి..

సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ బదిలీల మార్గదర్శకాలతో ఆర్థిక శాఖ జీవో 38 విడుదల చేసింది. మే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది డిసెంబరు 31 నాటికి ఒకే చోట నాలుగేళ్లు పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది మే 31లోగా ఉద్యోగ విరమణ చేసే వారికి స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్ లో 40 శాతానికి మించి ఉద్యోగును బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. స్పౌజ్, వితంతువు, వచ్చే ఏడాది మే 31లోగా రిటైర్ అయ్యే వారు, 70 శాతానికి మించి వైకల్యం ఉన్న వారు మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్న వారు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంట్, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రస్తుతం అప్రాధాన్యత పోస్టుల్లో ఉన్న ఉద్యోగులను ప్రాధాన్యత స్థానాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో వెల్లడించింది. కఠినమైన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారికి కూడా బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. స్పౌజ్ కేటగిరీలో మూడేళ్ల ఏళ్ల నిబంధన వర్తించదు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. విద్యాశాఖ, పోలీస్, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, రవాణ, అటవీ శాఖలు విడిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేస్తాయి. మే 1 నుంచి 7 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. మే 8 నుంచి 15 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్ల స్వీకరిస్తారు. ఉద్యోగి గరిష్టంగా 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు. మే 16 నుంచి 24 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి 25 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. బదిలీ ఉత్త్వులు ఇచ్చిన మూడు రోజుల్లో ఉద్యోగి రిలీవ్ అయినట్లుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి ఉద్యోగుల సాధారణ



బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. జనగణన విధుల్లో ఉన్న బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది.ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపడతారు. అవసరమైతే హార్డ్‌షిప్ పోస్టులకు లాటరీ విధానం అమలు చేస్తారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీల ప్రక్రియ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చేపట్టనున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# ఇథనాల్ వాడకంపై దృష్టి సారించాలి

### ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

### కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 21(సాక్ష్యం): భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది.



కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు. అంతేకాకుండా ఆటోమొబైల్ కంపెనీలు వాహనాల ధరల మీదనే కాకుండా ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలకు అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఇంజన్ల తయారీపై దృష్టి సారించాలన్నారు.

## కేరళ బాణసంచా గిడ్డంగిలో భారీ పేలుడు

పేలుడు జరిగిందని అధికారు లు తెలిపారు. స్థానికంగా పంటపొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లలో బాణసంచా తయారు చేస్తుం డగా ఈ ఘటన చోటుచేసు కుంది. పేలుడు సంభవించిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు, అధికారులు గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ అధికారులను ఆదేశించారు. త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఘటనా స్థలానికి 'కనివు 108' యూనిట్లతో సహా తగినన్ని అంబులెన్స్‌లను తరలించాలని అధికారులకు సూచించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఈ దుర్ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారాన్ని ప్రకటించారు. ఈ విషాదంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద తీవ్రత తనను ఎంతో కలిచివేసిందని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


**CHANGE OF NAME**

**I, MOHAMMED KHAJA MOIUDDIN, S/o. MOHD ABDUL WAHAB,** R/o. H.No.24-5-258, Fathima Nagar, Darga Road, Kazipet Mandal, Hanumakonda District-506004, Telangana State. do hereby solemnly affirm and state on oath as under. I am called as Kazipet Mandal, Hanumakonda District., 506004 and also Aadhaar Card same name was written. Now I am intending to change my existing name as **MOHAMMED KHAJA MOIUDDIN** to **MOHD KHAWAJA MOINUDDEEN.** That I have no civil or criminal cases pending in my name within the Grampan chayath/ Municipal Corporation limits or elsewhere. The facts stated above are true and correct to the best of my knowledge and belief.

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 12/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) ए.के.सिंह ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 291
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 09/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) लालचंद ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 285
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 07/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) लालचंद ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 281
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 10/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) लालचंद ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 287
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 08/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) लालचंद ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 283
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 05/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) महेश ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.)

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 277
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 11/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) ए.के.सिंह ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 289
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

**न्यायालयः श्रम न्यायालय, राजनांदगाँव (छत्तीसगढ़)**

विः प्रकरण क्रमांक 06/PW-Act/2026
श्रवण तिथि 15.06.2026

शासन द्वारा श्रम निरीक्षक अंतर्गत वेतन भुगतान अधिनियम 1936 जिला राजनांदगांव (छ.ग.)
// विरूद्ध //
(1) महेश ठेकेदार द्वारा
मेसर्स मिनवुल राक फाइबर प्राइवेट लिमिटेड रीवागहन, जिला राजनांदगांव (छ.ग.) एवं अन्य

**// सूचना पत्र //**

आवेदक ने आपके विरूद्ध आवेदन पत्र अंतर्गत आदेश 21 नियम 10 सहपठित की धारा 151 व्य.प्र.स. के तहत इस न्यायालय में प्रकरण संस्थित किया है। अतएव आपको इस न्यायालय में पेशी तारीख 15.06.2026 को दिन में प्रातः 11.00 बजे प्रकरण का उत्तर देने के लिए हाजिर होने बाबत् सूचित किया जाता है। आप न्यायालय में स्वतः या किसी ऐसे प्लीडर द्वारा हाजिर हो सकते हैं, जिसे सम्यक अनुदेश दिये गये हों, और जो इस प्रकरण से संबंधित सभी सारवान प्रश्नों का उत्तर दे सके। आपको यह भी निर्देश दिया जाता है कि, आप उक्त दिन उन सब दस्तावेजों को प्रस्तुत करे जिन पर आपकी प्रतिरक्षा आधारित हो।

अतः आपको सूचित किया जाता है कि यदि आप ऊपर बतायी गई तारीख को इस न्यायालय में हाजिर नहीं होंगे तो दावे की सुनवाई और उसका अवधारण आपकी अनुपस्थिति में किया जावेगा। यदि कारणवश उक्त पेशी तारीख को अदालत का कामकाज बंद रहता है तो अगले कार्यदिवस पर प्रकरण में सुनवाई की जाकर प्रकरण का निराकरण किया जावेगा।

सील
क्रमांक 279
दिनांक 21/4/2026.

अथॉरिटी
अंडर पेमेंट ऑफ वेजेस एक्ट श्रम न्यायालय राजनांदगांव (छ.ग.)

प्रति,
(2) आर.के. बदरुका, पिता श्रीनिवास बदरुका (प्रबंधक संचालक) मेसर्स मिनवुल राक फाइबर प्रा. लि., रीवागहन, जिला राजनांदगांव छ.ग. । वर्तमान पता 42, वर्धमान नगर, राजनांदगांव छ.ग. । स्थाई पता प्लाट नं. 15 रोड नं. 10, बंजारा हिल्स, हैदराबाद, तेलंगाना

## సింగపూర్ చేరుకున్న ఎపి మంత్రుల బృందం

**సుపరిపాలన, ఆధునిక పాలనపై అధ్యయనం**
**వారం పాటు సింగపూర్‌లో మంత్రుల పర్యటన**

అమరావతి,ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకుంది. ఈ నెల 27వ తేదీ వరకు మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. మంత్రుల సింగపూర్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిన విషయం విదితమే.. సుపరిపాలన, ఆధునిక పరిపాలనా విధానాలు, ఉత్తమ పాలనా పద్ధతులు అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం వెల్లడించింది. సింగపూర్‌లో అమలవుతున్న సమర్థవంతమైన పాలనా నమూనాలను పరిశీలించి, వాటిని రాష్ట్ర అభివృద్ధికి అన్వయించుకునే దిశగా ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్ పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం సింగపూర్ చేరుకున్న మంత్రుల బృందానికి అక్కడి తెలుగు సంఘం ఘన స్వాగతం పలికింది. స్థానిక తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు వారిని ఆత్మీయంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. అలాగే సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రూపొందిన సింగపూర్–ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ (అవగాహన ఒప్పందం కింద శిక్షణ కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర పరిపాలనలో కొత్త మార్పులు, ఆధునిక విధానాల అమలు దిశగా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## మచిలీపట్నంలో ఆస్పత్రిలో మంత్రి తనిఖీలు

**పారిశుద్ధ్యం, పార్కింగ్ వ్యవస్థల మెరుగుకు ఆదేశం**

మచిలీపట్నం,ఏప్రిల్ 21: మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాస్పత్రిలో మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం బైకుపై వచ్చి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పార్కింగ్ చేయకుండా అడ్డదిడ్డంగా ఉన్న వాహనాలను చూసి సెక్యూరిటీ విభాగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లుగా వాహనాలు పార్కింగ్ చేస్తుంటే సిబ్బంది ఏం చేస్తున్నారని మందలించారు. అనంతరం పలు విభాగాల్లో తనిఖీలు చేశారు. అలాగే, ఓపీ రిజిస్ట్రేషన్లను పరిశీలించి.. ఓపీలో చాలామంది రోగులు వేచి ఉండటంపై మంత్రి ఆరా తీశారు. కౌంటర్ల సంఖ్యను పెంచాలని సూపరింటెండెంట్‌కు మంత్రి ఆదేశించారు. ఓపీలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. రక్తనమూనా పరీక్షల విభాగం, ఎక్స్‌రే విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి వైద్యులతో సమావేశమై వైద్య సేవల గురించి చర్చించారు. పారిశుద్ధ్య, పార్కింగ్ వ్యవస్థను మెరుగుపర్చాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

## ముస్లిం విద్యార్థులకు కొత్త పథకం

**ఉన్నత విద్య కోసం 'తాలీం ఏ హునర్'**

విజయవాడ,ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ వక్ఫ్ బోర్డ్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆయా అజెండాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్య ఖర్చులను వక్ఫ్ బోర్డ్ భరిస్తుందని తెలిపారు. 'తాలీం ఏ హునర్' పేరుతో వక్ఫ్ బోర్డు ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు నడుపుతోందని.. అదే పేరుతో ఈ విద్యా పథకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యను అమలు చేస్తామని వెల్లడించారు. రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ మెయిన్స్, నీట్ కోసం ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. మొదటి ఏడాది 250 మందితో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. రెండో ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్య అందజేస్తామని తెలిపారు. ట్యాలెంట్ టెస్ట్ ద్వారా ముస్లిం విద్యార్థులను ఎంపిక చేస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నాణ్యమైన ఉన్నత విద్యకు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. పదోతరగతి ఫలితాల తర్వాత ట్యాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆందోళన

అనంతపురం,ఏప్రిల్ 21: రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీతాల కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఒక్కరోజు మెరుపు సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికులకు. బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు నాగభూషణం, నగర అధ్యక్ష కార్యదర్శులు. గోపాల్ సాకే తిరుమలేశు . ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు, ఓబుళపతి, మల్లికార్జునలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతుంటే రెండు నెలలు గడుస్తున్న. జీతాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు బలవుతున్నారని ధ్వజమెత్తారు. సకాలంలో కార్మికుల వేతనాల బిల్లు తయారుచేసిన వాటి ఆమోదము అవ÷–లోడింగ్ లో అధికారుల నిర్లక్ష్య వైఖరి దారుణమన్నారు. ఇప్పటికే చదువుతున్న పిల్లలకు. పరీక్షలు పూర్తయ్యాయి. స్కూళ్లు, కాలేజీలు తొందరలోనే ఓపెన్ అయ్యే పరిస్థితి. ఇప్పటికే ఇంటి అ÷–దదెలు కట్టలేక. నిత్యవసర సరుకులు లేక. అధిక వడ్డీలకు డబ్బు తీసుకొని. వడ్డీలు చెల్లించలేని దుర్భర పరిస్థితుల్లో. కార్మికులు బతికిడుస్తున్నారు. అలాగే. మున్సిపల్ కార్మికుల సమస్యలు. చనిపోయిన వారి కుటుంబంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి. వారి బిడ్డలకు ఉ ద్యోగం ఇవ్వాలని కోరారు కమిషనర్. జస్వంత్ రావు కు వినతి పత్రం చల ఇచ్చారు మంగళవారం సాయంకాలం లోగ జీతాలు కార్మికుల ఖాతాలో జమ కాకపోతే. ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి. ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. కోశాధికారి. లక్ష్మీ నరసమ్మ. సహాయ కార్యదర్శి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాజకీయ పార్టీ కానేకాదు

**రాజకీయ హత్యలకు డెన్‌గా మారింది**

**పార్టీ అనుమతులపై ఇసి ఆలోచన చేయాలి**

**దస్తగిరి హత్యతో వైసిపి నైజం మరింత బయటపడింది**

**మంత్రి కొలుసు పార్ధసారథి సంచలన వ్యాఖ్యలు**

అమరావతి,ఏప్రిల్21: వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. మంగళవారం అమరావతి వేదికగా మంత్రి పార్ధసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి



ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు. ఆస్తులు, అధికారం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి, పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకమాడుతోందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు ప్రధాన కారకులైన వారు.. ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన పాపాలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వైసీపీని ఒక రాజకీయ పార్టీగా ప్రజలు చూడటం లేదని.. రాజకీయాల్లో కొనసాగే అర్హత ఆ పార్టీకి లేదని మంత్రి కొలుసు పార్ధసారథి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ధనదాహం, అధికారదాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు. జగన్ క్రిమినల్ రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్ని.. వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా ఆలోచించాలని అన్నారు. పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం జగన్ స్వార్దాన్ని తెలుపుతోందన్నారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి.. వైసీపీకి ఏపీలో చోటు లేకుండా చేయాలని మంత్రి సూచించారు.

# 23న ఎపి ఈసెట్ ప్రవేశ పరీక్ష

**హాజరు కానున్న33,751 మంది విద్యార్థులు**

**నిమిషం ఆలస్యం అయినా పరీక్షకు అనుమతి లేదు**

**ఎపీ ఈసెట్ చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన రావు**

అనంతపురం,ఏప్రిల్ 21: అనంతపురం జేఎన్టీయూ మరియు ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ 2026 పరీక్ష ఈనెల 23 గురువారం జరుగనుంది. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం సెషన్ రెండు గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీ



ఈసెట్ చైర్మన్ ,అనంతపురం జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు తెలిపారు. మంగళవారం జేఎన్టీయూ ఆర్యభట్ ఆడిటోరియంలో ఏపీ. ఈసెట్ఏ -2026 పరీక్ష లు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జేఎన్టీయూ ఏపీ ఈసెట్ పరీక్షను పదవ సారి విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏపీ ఈసెట్ 14 విభాగాల్లో నిర్వహించే పరీక్షల కోసం 33,751 మంది అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లో 94 పరీక్ష కేంద్రాలు తెలంగాణలోని హైదరాబాద్ లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ పరీక్ష కేంద్రాలన్నీ కూడా అన్ని జిల్లాల్లోని 47 పట్టణాల్లో ఉ ంటాయన్నారు. అత్యధికంగా దరఖాస్తులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కి 11,924 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 9305, దరఖాస్తులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కి 5165 అప్లికేషన్లు, మెకానికల్ ఇంజనీరింగ్ కి 412 సివిల్ ఇంజనీరింగ్ కి 2,427 ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ 75 ధరఖాస్తులు, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కి 48, బిఎస్సి గణితం కు 30, సిరామిక్ టెక్నాలజీకి ఒక దరఖాస్తు, మైనింగ్ ఇంజనీరింగ్ 31, ఫార్మసీ 243, మెటలాజికల్ ఇంజనీరింగ్ కి 68 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తుల చేసుకో వడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు గడువు గత నెల 28 తో ముగిసిందని ఆలస్య రుసుము లేకుండా 33,210 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, రూ. 1000 ఆలస్య రుసుముతో అందిన దరఖాస్తులు 286 మంది, రూ. 2000 ఆలస్యరసంతో 200 మంది రూ. 4,000 ఆలస్య రుసుముతో 31 మంది రూ 10,000 ఆలస్యరసముతో 24 మంది, మొత్తం 33,751 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా కూడా ఇప్పటికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నట్లు తెలిపారు. హాల్ టికెట్ డౌన్లోడ్ లో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఏపీ ఈసెట్ కన్వీనర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈసెట్ కన్వీనర్ ఆచార్య దుర్గాప్రసాద్ కో కన్వీనర్ ఆచార్య భానుమూర్తి రిజిస్టార్ ఎస్. క్రిష్ణయ్య పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

**ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి**
**ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్**

అమరావతి,ఏప్రిల్ 21: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు.



ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని మాజీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మహిళా బిల్లుపై అసత్య ప్రచారాలు

**విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో సీట్లు పెరగాలి**

**అబద్ధాలు ప్రచారం చేస్తునన చంద్రబాబు**

**సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శలు**

విజయవాడ,ఏప్రిల్ 21: డీలిమిటేషన్ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినప్పుడు డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా వెంటనే అమలు చేయాలని అప్పట్లో టీడీపీ ఎంపీలు కూడా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. తాము అయితే 2029 నుంచే మహిళా బిల్లు అమలు చేయాలని స్పష్టం చేశామని తెలిపారు. జనాభా లెక్కలు జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సీట్లు పెరగాల్సిన అవసరం ఉ ందన్నారు. అయితే డీలిమిటేషన్ తర్వాత సీట్లు 50 శాతం పెరుగుతాయని చంద్రబాబు చెబుతున్నారని, అది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. రాష్ట్ర విభజన హామీల ప్రకారం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు 225 సీట్లు పెరగాల్సి ఉందని,



ఇప్పుడు మరోసారి డీలిమిటేషన్ జరిగితే అదనంగా 83 స్థానాలు పెరిగే అవకాశం ఉ ందన్నారు. న్యాయంగా రావాల్సిన సుమారు 75 స్థానాలను రాష్ట్రం కోల్పోతుందని వ్యాఖ్యానించారు. ఇక, మహిళా బిల్లు ఆమోదం జరగదని బీజేపీకి ముందే తెలుసని, అందుకే రాజకీయ లాభం కోసం ఈ అంశాన్ని ఉ పయోగించుకుందని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ఓడిపోయిన తర్వాత చంద్రబాబు ర్యాలీలు నిర్వహించడం విచారకరమన్నారు. మరోవైపు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి మాట్లాడటం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని కూడా వ్యాఖ్యానించారు. పార్లమెంట్ నిర్ణయాన్ని వ్యతిరేకించేలా ప్రధాని మాట్లాడారని ఆరోపించారు. మరోవైపు, సీపీఐ రాష్ట్ర మహిళా నేత వనజ మాట్లాడుతూ, మహిళా బిల్లు ఇప్పటికే 2023లో ఆమోదం పొందిందని, రాష్ట్రపతి సంతకం కూడా జరిగిందని తెలిపారు. అయితే తాజాగా వచ్చిన మూడు బిల్లుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఎక్కడా లేదని విమర్శించారు. 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లు లోక్‌సభలోకి రాకుండా బీజేపీ అడ్డుకుందని ఆమె ఆరోపించారు. మొత్తం మీద సామాజిక న్యాయం, మహిళల హక్కుల విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వామపక్ష నేతలు మండిపడ్డారు.

# మోదీ 'ఉగ్రవాది..!!

చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే–భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం



చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె యథాతథం

మొదటిపేజీ తరువాయి..

టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నాయకులు నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వంతో జరిగిన తాజా చర్చల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం కనిపించలేదని తెలిపారు. ఐఏఎస్ అధికారుల కమిటీ నాలుగు వారాల సమయం కోరగా, దానికి తాము అంగీకరించలేదని వెల్లడించారు. ఇప్పటికే చాలాకాలంగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, మరింత ఆలస్యం సహించలేమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. జేఏసీ నాయకుల ప్రకటన ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి నుంచే ఆర్టీసీ కార్మికులు సమ్మె ప్రారంభించనున్నారు. ఈ సమ్మె తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రవాణా సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మార్చి 13వ తేదీన సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. సమ్మెకు ముందురోజే చర్చలకు పిలవడం సరైన విధానం కాదని జేఏసీ నాయకులు విమర్శించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అధికారుల కమిటీ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినా, స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలిపారు. జేఏసీ నాయకులు కార్మికులకు కీలక పిలుపునిచ్చారు. ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని సూచించారు. అన్ని డిపోల్లో సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మె కారణంగా బస్సు సర్వీసులు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. ప్రైవేట్ రవాణాపై ఆధారపడాల్సి రావచ్చు. ప్రభుత్వం, కార్మిక సంఘాల మధ్య త్వరగా పరిష్కారించాలని ప్రయాణికులు ఆశిస్తున్నారు. కార్మికుల సమ్మె తెలంగాణలో కీలక పరిణామంగా మారింది.

చర్చలు విఫలం కావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, జేఏసీ వైఖరి ఈ సమ్మె భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్ధతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.

కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర

# కొలిక్కివచ్చేనా?

మొదటిపేజీ తరువాయి..

మీడియా సంస్థలు దీనిని తప్పుగా చూపిస్తున్నాయి" అని పేర్కొన్నారు. ముఖ్యంగా ది న్యూయార్క్ టైమ్స్, ది వాల్ స్ట్రీట్ జర్నల్, ది వాషింగ్టన్ పోస్ట్ వంటి సంస్థలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇరాన్ నౌకాదళం పూర్తిగా దెబ్బతిన్నదని, వైమానిక దళం కార్యకలాపాలు తగ్గాయని, రక్షణ వ్యవస్థలు కూడా బలహీనంగా మారాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే, ఆర్థిక పరంగా కూడా ఇరాన్ రోజుకు సుమారు 500 మిలియన్ డాలర్ల నష్టం చవిచూస్తోందని ఆయన చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇరాన్‌పై అమలు చేస్తున్న ఆంక్షలు, సముద్ర నిర్బంధం కీలక పాత్ర పోషిస్తున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇక, అమెరికా ప్రతినిధుల బృందం కీలక చర్చల కోసం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుంది. ఈ బృందంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నెర్, ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కోఫ్ ఉన్నారు. ఈ బృందం ఇరాన్ నాయకత్వంతో కీలక చర్చలు జరపనుంది. ఈ చర్చల ప్రధాన లక్ష్యం ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని పూర్తిగా చర్చలు చివరి అవకాశంగా భావిస్తున్నారు. చర్చలు ఫలించకపోతే పూర్తి స్థాయి మౌలిక వసతులపై యుద్ధం జరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, ఇస్లామాబాద్ చర్చలు కీలక మలుపు తిప్పే అవకాశముంది. ఒకవైపు ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఇరాన్ అనుమానాలు వ్యక్తం చేస్తుండటం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. ఈ చర్చల ఫలితం ఆధారంగా రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా మారుతుందో చూడాల్సి ఉంది. మరోవైపు పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ



నిలిపివేయించడం అని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా వదులుకోవాలి. ఇదే ప్రధాన షరతు" అని ఆయన తెలిపారు. అవసరమైతే తాను కూడా ఇరాన్ నాయకులతో ప్రత్యక్షంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని ట్రంప్ వెల్లడించారు. అయితే, చర్చలు విఫలమైతే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. "ఒప్పందం కుదరకపోతే పరిణామాలు మంచివిగా ఉండవు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో ఈ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇరాన్ మాత్రం ఈ చర్చలపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అమెరికా విధానాలు నమ్మదగినవిగా లేవని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధిపై అమలు చేస్తున్న నిర్బంధం నేపథ్యంలో చర్చలకు రావడం కష్టమని సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో జరగనున్న ఇస్లామాబాద్ చర్చలు కీలకంగా మారాయి. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. చర్చల కోసం ప్రత్యేకంగా రెడ్ జోన్ ఏర్పాటు చేశారు. ఇది రెండో విడత చర్చలు కావడం విశేషం. ఈ నెల 11–12 తేదీల్లో జరిగిన మొదటి విడత చర్చలు సుమారు 21 గంటలపాటు కొనసాగినా ఎలాంటి ఒప్పందం కుదరలేదు. దీంతో ఈసారి చర్చలపై మరింత ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కాల్పుల విరమణ బుధవారం ముగియనుండగా, ఈ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్ నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు.

వాస్తవానికి ఏప్రిల్ 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇరాన్‌తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్‌హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హర్మూజ్‌పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బందించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్ నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్‌కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

### కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,ఏప్రిల్ 21(సాక్ష్యం): భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో



తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷–లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు

మొదటిపేజీ తరువాయి..

చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని




సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

## సాంప్రదాయ పంటలకు స్వస్తి

– కూరగాయల సాగుతో రైతులకు లాభాల బాట

– చంద్రు తండాలో 256 మంది రైతుల కృషికి కలెక్టర్ ప్రశంసలు







**మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్):–** సాంప్రదాయ పంటల నుండి బయటపడి లాభసాటి కూరగాయల సాగు చేపడితే రైతుల ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. టేక్మాల్ మండలం చంద్రు తండాలో మంగళవారం పర్యటించిన ఆమె, అక్కడ 256 మంది రైతులు సాగు చేస్తున్న కూరగాయల తోటలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రైతే దేశానికి వెన్నుముక" అన్న నినాదానికి చంద్రు తండా నిదర్శనమని పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులతో టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ వంటి కూరగాయలను పండిస్తూ రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను రైతులే నేరుగా మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించడం ద్వారా లాభాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం నుంచి సబ్సిడీపై స్ప్రింక్లర్లు అందించడం, వ్యవసాయ అధికారుల సాంకేతిక మార్గదర్శకాలు రైతులకు బలంగా నిలుస్తున్నాయని కలెక్టర్ వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులు అవలంబిస్తూ వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా మలుస్తున్నారని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటల ఎంపికలో అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచ్ స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో కీలక బాధ్యతలు

– ఎన్యూమరేటర్లు అప్రమత్తంగా ఉండాలి – కలెక్టర్ ప్రతిమా సింగ్

– టేక్మాల్ శిక్షణ కేంద్రం పరిశీలన – 34 పాయింట్లపై స్పష్టమైన అవగాహన అవసరం





**మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 21,(సాక్ష్యం న్యూస్):–** జనగణన ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెన్సెస్ శిక్షణా కేంద్రాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు. ఫీల్డ్ స్థాయి సిబ్బందికి జనగణన విధానం, నియమాలు, బాధ్యతలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. డేటా సేకరణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనగణనలో భాగంగా ఉన్న 34 ముఖ్య పాయింట్లను ప్రతి ఎన్యూమరేటర్, సూపర్వైజర్ పూర్తిగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి సందేహాలున్నా వెంటనే అడిగి నివృత్తి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యతో పాటు సామాజిక
## అవగాహనపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్







**మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్):** విద్యార్థులకు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు. సమాజానికి బాధ్యతగల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడం విద్యా సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఈఓలతో కలిసి వసతి గృహంలోని స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు మరియు పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు.

**పరిశుభ్రత, సృజనాత్మకతపై ప్రత్యేక దృష్టి**

పరిసరాల పరిశుభ్రతపై నిరంతర చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్విజ్ పోటీలు, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు, వీధి నాటకాలు, సామాజిక న్యాయం––పర్యావరణ అంశాలపై చర్చలు, డ్రాయింగ్––పెయింటింగ్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో చైతన్యం పెంపొందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎంపీడీవో రియాజుద్దీన్, టేక్మాల్ పంచాయితీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 26 నుండి
## తుర్కపల్లి భూ లక్ష్మి మాత జాతర ప్రారంభం



**నారాయణఖేడ్, ఏప్రిల్ 21:( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో శ్రీ భూ లక్ష్మి మాత జాతర ఈ నెల 26వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానుందని ఆలయ కమిటీ చైర్మన్, రిటైర్డ్ సివిల్ సర్జన్ డాక్టర్ బోయిని విట్టల్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు నైవేద్యం, సాయంత్రం 4 గంటలకు బండ్ల ఊరేగింపు, రాత్రి 9 గంటలకు బోనాలు నిర్వహించబడతాయని, 27వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు పాచి బద్ద ఊరేగింపు, 9 గంటలకు అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్కారెడ్డి ప్రతాప్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత దుర్గాగౌడ్, ఆలయ పూజారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హాష్ అయిల్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

– కోట్ల విలువ గల హాష్ ఆయిల్ స్వాధీనం



**వరంగల్ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో ఎప్పుడు లేని తొలిసారిగా భారీ స్థాయిలో హాష్ ఆయిల్ (గంజాయి మొక్కల నుండి తీసిన నూనె) స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాలోని నలుగురు సభ్యులను వరంగల్ డ్రగ్ కంట్రోల్, క్యాట్ పార్టీ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 2 కోట్ల 50లక్షల విలువ గల హాష్ ఆయిల్‌తో రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. హంటల్ సన్ను (23),సువ్వపల్లి గ్రామం,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 2.హంటల్ సన్యాసి (23), రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 3. కండెల చిన్నబాబు (56), దారకొండ గ్రామం,గూడెం మండలం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 4.కృష్ణా హంటల్ (56),రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రానికి చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో నిందితుడు కిలో పాండు ప్రస్తుతం పరారీ వున్నాడన్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను తెలియజేస్తూ పట్టుబడిన నిందితులందరు పరిచయస్తులు కాగా, ఇందులో ప్రధాన నిందితుడు హంటల్ సన్ను తన స్వగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని మిగితా నిందితుల ద్వారా విక్రయించి సోమ్ము చేసుకుని జల్సాలకు చేసేవారు. కాని నిందితులకు గంజాయి విక్రయాలలతో వచ్చే డబ్బు వారి జల్సాలకు సరిపోకపోవడంతో ప్రధాన నిందితుడు గంజాయి మొక్కల నుండి హాష్ అయిల్‌ను తయారు చేసే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో వున్న కిలో పాండు నిందితుడితో పరిచయం కావడంతో, పాండు ఇచ్చిన సూచనల మేరకు ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గంజాయి మొక్కలను పెంపకం చేపట్టిన అనంతరం, నిందితుడు పాండు తీసుకవచ్చిన పరికరం ద్వారా ఈ ముఠా సభ్యులు గంజాయి మొక్కలను ద్వారా 40కిలోల హాష్ అయిల్‌ను సేకరించారు. ఈ విధంగాంగా తయారు చేసిన హాష్ అయిల్‌లో 20కిలోల హాష్ అయిల్‌ను పాండు తను తీసుకోగా, మిగితా 20కిలోల హాష్ అయిల్‌ను కిలో చోప్పున ప్యాకేట్లలో భద్రపర్చి పట్టుబడిన నిందితడులందరు ఐదు కిలోల చోప్పున హాష్ అయిల్‌ను తీసుకోని ముంబాయిలో విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్ తుని రైల్వే స్టేషన్ నుండి ఈ నెల 19 తేది అర్ధరాత్రి కోనార్క్ రైలులో బయలు దేరారు. వరంగల్ రైల్వేలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా ముఠా అనుమానం రావడంతో ఈ ముఠా సభ్యులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో నిన్నటి రోజు, దిగిన నిందితులు ఈ రోజు ఉదయం ముంబాయి వెళ్ళేందుకు ఈ ముఠా సభ్యులు ఈ రోజు ఉదయం వరంగల్ బస్టాండ్ వద్ద వున్న రైల్వే గూడ్స్ షెడ్ పరిసరాల్లో అనుమాస్పదంగా తిరుగున్నాట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెళ్ళి నిందితులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద హాష్ అయిల్‌ను గుర్తించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసిన 20కిలోల హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున హాష్ అయిల్‌తో పాటు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, వరంగల్ ఏఎప్పీ శుభం, ఏసిపి లు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డ్రగ్ కంట్రోల్ టీం ఇన్స్‌స్పెక్టర్ వై.సతీష్,ఇంతేజార్‌గంజ్ ఇన్స్‌స్పెక్టర్ షూకూర్, ఎస్.ఐలు సందీప్, తేజ ఆర్.ఎస్.ఐలు ఏ.పూర్ణ చందర్ రెడ్డి,కె.మనోజ్ రెడ్డి, ఎల్.లింగారావు,క్యాట్ పార్టీ ఏ.ఆర్.ఏ.ఎస్.ఐలు వి.సుబ్బిరామి రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు బాల రాజు, కె.శ్రీరాములు, యం.డి రబ్బానీ, ఆర్.రాజ్‌కుమార్‌తో పాటు ఇంతేజార్‌గంజ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో
## పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్





**నారాయణఖేడ్, ఏప్రిల్ 21( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని దేశమంతటికీ గర్వకారణం అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని, ఆయన ఆశయాలను అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్య, ఐక్యత, హక్కుల సాధనపై యువత దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమైనవి అని రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేడు సమానత్వం సాధ్యమైందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, మేధావులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### ప్రేమజంట ఆత్మహత్యాయత్నం
## ప్రియుడి మృతి.. చికిత్స పొందుతున్న ప్రియురాలు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 21, (సాక్ష్యం) :** ఏటూరునాగారంలో ఓ ప్రేమజంట ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండల కృష్ణాపురానికి చెందిన ముక్కెం సతీష్ (20) అదే మండలం కొంగాల గ్రామానికి చెందిన దుబ్బ రవిత్రయని (19) కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు. తమ వివాహానికి ఇరు కుటుంబాల పెద్దలు సమ్మతించరనే భయంతో ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ఏటూరునాగారం అటవీ కార్యాలయం సమీపంలోని అడవిలోకి వెళ్లి పురుగులమందు తాగారు. సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, యువతి కేకలు వేస్తూ రోడ్డుపైకి వచ్చి పడిపో యింది. పోలీసులు ఆమెను ఏటూరునాగారంలోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు యువతికి ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పంపించారు. సతీష్ మృతదేహం సోమవారం మధ్యాహ్నం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### తెలంగాణ అమరవీరులు,
## ఉద్యమకారుల గురించి మాట్లాడకపోవటం బాధాకరం

– ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ



**కోదాడ ఏప్రిల్ 21(సాక్ష్యం)** జగిత్యాలలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల గురించి అమరవీరుల కుటుంబాల గురించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం ఆయన కోదాడలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు బిచ్చమెత్తుకునే పరిస్థితిలో ఉన్నారు. కేసీఆర్ రాజకీయ పునరేకికరణ పేరుతో 75 ఏళ్ల రాజకీయ కురువృద్ధుడు జీవన్ రెడ్డి గారిని పార్టీలో చేర్చుకుని ఏదో సాధించినట్లుగా పెద్ద బహిరంగ సభ పెట్టినాడు ఇది చాలా సిగ్గుచేటు అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేకే ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఎటువంటి కాలయాపన లేకుండా త్వరగా విధి విధానాలు రూపకల్పన చేసి ఉద్యమకారులకు న్యాయం చేయవలసిందిగా ఆయన కోరినారు.

### ఎక్సైజ్ కార్యాలయంలో
## వాహనాల వేలంపాట

**నారాయణఖేడ్, ఏప్రిల్ 21 ( సాక్ష్యం న్యూస్ )** వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ ఎక్సైజ్ సిఐ రఘునాథ్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు 23 అనగా గురువారం నాడు ఖేడ్ లోని ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈయొక్క వేలంపాటలో హోండా ఆక్టివ రూ,75,500/–లు,హోండా షైన్ రూ,50,000/–లు, బజాజ్ పల్సర్ రూ,7,500/– లు ధర నిర్ణయించినట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలి అనుకునేవారు 25% దరావత్తు ముందుగానే చెల్లించాలి అన్నారు.ఆసక్తి గలవారు గురువారం నాడు వేలంపాటకు ముందుగానే వచ్చి పేర్లు నమోదు చేయించుకోగలరు అన్నారు.



Prohibition and Excise Station Narayankhed

Proh.& Excise Inspector

## మెరుగు మధుకు ఘన సన్మానం



**ఏప్రిల్ 21 సాక్ష్యం భువనగిరి పట్టణం** పట్టణంలోని మదర్ థెరిసా స్కూల్ జరిగిన ఀతీంఋ సమావేశం జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వేంకటేశ గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త మెరుగు మధు కి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ), హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహా మండలి సభ్యునిగా నియమితులయ్యారు.గత 20 ఏళ్లుగా విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ఆయనకు ఈ బాధ్యతలు దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాకు గర్వకారణంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు, చంద్రశేఖర్, సి. సురేష్, భాగ్యలక్ష్మి, తోటకూర యాదయ్య, సునీల్, ట్రస్మా నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పాముల అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### సర్కార్‌కు ఆర్టీసీ
## కార్మిక సంఘాల హెచ్చరిక



**హైదరాబాద్ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** తెలంగాణ ప్రభుత్వాన్ని ఆర్టీసీ కార్మిక సంఘాలు హెచ్చరించాయి. మరో సకల జనుల సమ్మెలాగా చేస్తామని అన్నాయి.ఈ నెల 22వ తేదీ నుండి సమ్మెకు దిగుతామని ప్రకటించిన నేపథ్యంలో, 21వ తేదీ లోపు ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించేందుకు అంగీకరించకపోతే సమ్మె విషయంలో వెనకడుగు వేసేది లేదని కార్మిక సంఘాలు తేల్చి చెప్పాయి. మరో సకల జనుల సమ్మెలాగా మరో సకల జనుల సమ్మెలాగా కార్యరూపం దాల్చుతుందని, ప్రైవేట్ సిబ్బందితో తమ సమ్మె నిర్వీర్యం చేయాలని చూస్తే ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న హెచ్చరించారు. అన్ని యూనియన్ల జేఏసీలు, జేఏసీలో లేని కార్మికులు సైతం సమ్మెకు మద్దతు ఇస్తున్నాయని, ప్రభుత్వం నుంచిసానుకూల స్పందన రాకపోతే 22వ తేదీ మొదటి షిఫ్ట్ నుండి సమ్మె మొదలవుతుందని కార్మిక సంఘాల వెల్లడించాయి.

# ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ ఏప్రిల్ 21 (సాక్ష్యం)** విద్యార్థుల ఆరోగ్యం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాల హాస్టల్లో,ఎస్సీ బాలుర హాస్టల్లో నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం లో దోమల మందు నివారణ కొరకు ఆల్ఫా సైపర్ మైత్రిన్ దోమల మందు ను పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల వల్ల అనేక విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి దోమల నివారణ ఒక్కటే మార్గమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య పనులలో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి,సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ అమర్,పల్లె దావకాన డాక్టర్ హరినాథ్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి,సునీత పాల్గొన్నారు.

## సినీ నటుడు ప్రకాష్
# రాజ్ పై గుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్.** సినీ నటుడు ప్రకాష్ రాజ్ శ్రీ సీతారాముల వారిపై మరియు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రచార ప్రముఖ్ దూశెట్టి పవన్ కుమార్ యాదగిరిగుట్ట స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ, శ్రీ సీతారాముల వారిని నా ఆరాధ్య దైవంగా భావిస్తాను. ఈ ఫిర్యాదు ద్వారా నేను మీ దృష్టికి తీసుకువచ్చే అంశం ఏమనగా, గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఒక సభలో ప్రసంగిస్తున్న వీడియో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఆయన శ్రీ సీతారాముల వారి వనవాసాన్ని వలస కూలీలతో పోలుస్తూ, భక్తుల మనోభావాలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే దైవ స్వరూపాలను ఇలా తక్కువ చేసి మాట్లాడటం వల్ల నా వంటి ఎంతో మంది భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా మరియు మతపరమైన నమ్మకాలను అవమానించేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరు వీడియోకు సంబంధించిన వివరాలను/లింక్స్‌ను ఈ ఫిర్యాదుతో జత చేసి దీనిని పరిశీలించి, భారతీయ శిక్షా స్మృతి (న్యాజ) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బజరంగ్ దళ్ కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ గౌరాయిపల్లి గ్రామ కార్యదర్శి దూశెట్టి బాలకిషన్, రంజిత్, సాయికుమార్, సాయి తేజ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో
# ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

### జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు అభినందించిన యాజమాన్యం, విద్యార్థులు



**కోదాడ ఏప్రిల్21(సాక్ష్యం)** కోదాడ: సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రభంజనాన్ని చాటి చెప్పారు. తమ కాలేజ్ చెందిన సుమారు 50 మంది విద్యార్థులు జాతీయస్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి అన్నారు. జాతీయస్థాయిలో కాలేజీ కు చెందిన తొండపు దీపిక 438, గాదె జస్వంత్ 540, బి. విజయ్ 2952, బి.రేవంత్ 8231, జె. సుధాకర్ 10843, ఆర్. కార్తీక్ 14410, యారబోలు. శరణ్య 15220, బీ. శిరీష 17337, పొందూరి అమృత సుధావర్షిణి 28547 ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ లు అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జిలు ప్రవీణ్ , మౌనిక, ఇతర లెక్చరర్లు సిబ్బంది అభినందించారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో
# అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు

### – రేస్ విద్యా సంస్థ చైర్మన్ బాణాల వసంతా వెంకటరెడ్డి




**కోదాడ ఏప్రిల్ 21(సాక్ష్యం)** జేఈఈ మెయిన్స్ సెషన్– 2 ఫలితాలను ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ 431, చింతకాయల కార్తీక్1489, బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనం వీడి జనంలోకి వచ్చిన మావోయిస్ట్ అగ్రనేత దామోదర్

### – సాక్ష్యం ప్రతినిధి వాసుదేవ్‌తో లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేత దామోదర్ ప్రత్యేక ఇంటర్వ్యూ






**తాడ్వాయి, ఏప్రిల్ 21, (సాక్ష్యం) ;** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం తన స్వగ్రామంలో మావోయిస్ట్ అగ్రనేత దామోదర్ ఏ బడే చొక్కారావు తన కుటుంబ సభ్యులతో గడిపారు. మూడు దశాబ్దాల పాటు ప్రజా సమస్యల పై పోరాటం చేసిన చొక్కారావు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మావోయిస్ట్ రహిత దేశ ఎజెండా ఆపరేషన్ కగార్ తో లొంగుబాటు దిశకు దారి తీసింది. దీంతో లొంగుబాటుకు సిద్దమైన మావోయిస్ట్ అగ్రనేతలు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి దామోదర్ వనం వీడి జనంలోకి వచ్చారు.

**తల్లి ఒడిలో సేద తీరిన మావోయిస్ట్ ఉద్యమ నేత**

మూడు దశాబ్దాల పాటు ప్రజా సమస్యల పై ప్రభుత్వాలతో పోరాటం చేసిన మావోయిస్ట్ అగ్రనేత ఎట్టకేలకు తల్లి ఒడికి చేరాడు. గత కొంత కాలంగా దామోదర్ తల్లి బతకమ్మ ఆరోగ్యం క్షీణించి కంటి చూపు మందగించడంతో కొడుకు రాకకై ఎదురు చూసింది. దీంతో పలు పత్రిక, మీడియా కథనాలలో వచ్చిన వాటిని చూసిన దామోదర్ చలించినట్లుగా సాక్ష్యం ప్రతినిధితో తెలిపారు. ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ప్రజల సమస్యల కై పోరాటం చేస్తానన్నారు. తన ఊరు, తన కుటుంబాన్ని వీడి దశాబ్ధాలు గడిచింది అంటూ తల్లిని హక్కున చేర్చుకుని బాగోగులు అడిగి తెలుసుకుని భవోద్వేగానికి లోనయ్యారు.

**భవిష్యత్ కార్యచరణ ప్రజా క్షేత్రమే**

ప్రజా సమస్యల పోరాటాని కై మావోయిజాన్ని ఎంచుకున్న మా అన్న బడే నాగేశ్వరావు నాకు ఆదర్శం. ఆయనను ఆదర్శంగా తీసుకునే నేను ఇంటర్ చదువుతున్న సమయంలో 1998 సంవత్సరంలోనే మావోయిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరడం జరిగిందన్నారు. సభ్యుడిగా చేరిన రెండేళ్ళలోనే పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్ళానని దామోదర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ చత్తీస్ఘడ్, తెలంగాణా, ఒరిస్సా ఉమ్మడి పోలిసుల సంయుక్త కర్రి గుట్టల దాడులతో అగ్ర నేతలు సైతం మృత్యవాత చెందగా మరికొందరు ఆయుధాలతో లొంగిపోవడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో తాను లొంగిపోక తప్పలేదన్నారు. ఐనా తన అభిప్రాయాలు మారవని వనంలో చేయలేని పనులను జనంలో నిలబడి చేస్తానని ప్రజల తీర్పుతో ఏకీభవించి జన సంక్షేమం కోసం తన జీవితం అంకితం చేస్తానని దామోదర్ అన్నారు.

**తల్లి కళ్ళల్లో కాదు గ్రామస్తులకు సైతం ధైర్యం**

మూడు దశాబ్ధాల అనంతరం లొంగిపోయి తిరిగి ఇంటికి వచ్చిన కొడుకుని చూడడానికి కళ్ళు కాన రాక వచ్చిందన్న సంతోషంతో ఆ తల్లి బతకమ్మ ఆనందం వ్యక్తం చేసింది. అంతేకాకుండా గ్రామంలోని తన చిన్ననాటి మిత్రులతో బందువులతో మమేకమై తన భవోద్యేగాలను మంచి చెడులను పంచుకున్నాడు. నేను వచ్చాను అనే ధైర్యాన్ని గ్రామస్తులకు కల్పించాడు దామోదర్.

## చల్లూరు క్రషర్‌కు బీర్ల
# అయిలయ్యకు సంబంధం లేదు: క్రషర్ యజమాన్యం

### – చల్లూరు గ్రామం, రాజపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా




**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్** గత కొంతకాలంగా వివిధ పత్రికలు, సామాజిక మాధ్యమాలు,యూట్యూబ్ ఛానల్లలో మా సంస్థలు శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్, శ్రీని డెవలపర్స్ పై. అలాగే మా యాజమాన్యం పై, మా క్రషర్ విషయంలో వస్తున్న ఆరోపణలు మాకు తీవ్రంగా బాధ కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. 2019 ఏప్రిల్ నెలలో, మేము శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ పేరుతో చల్లూరు గ్రామం, రాజపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో, సర్వేనెంబర్ 322 మరియు అనుబంధ నెంబర్లలో 70 ఎకరాల భూమికి ఋజూ ద్వారా లేఅవుట్ అనుమతులు పొందాము. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్, లేఅవుట్ ప్లాన్ పత్రాలు మా వద్ద ఉన్నాయి. లేఅవుట్ ప్రాంతంలో ఎక్కువగా రాయి ఉండటంతో, అభివృద్ధి పనుల కోసం బ్లాస్టింగ్ అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, నా భర్త స్వర్గీయ శ్రీనా స్వర్గీయ శ్రీ నారాయణరావు 2021లో క్రషర్ యూనిట్ స్థాపించాలని నిర్ణయించి, సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాల నుండి –ఇండస్ట్రీస్, పొల్యూషన్ కంట్రోల్ మరియు ఎలక్ట్రిసిటీ విభాగాల నుండి అవసరమైన అనుమతులు పొందారు. సంబంధిత పత్రాలు మా వద్ద ఉన్నాయి. మొదటి వెంచర్లో బ్లాస్టింగ్ ద్వారా వచ్చిన రాయిని మేము లేఅవుట్ రోడ్ల నిర్మాణం మరియు అభివృద్ధి పనుల కోసం మాత్రమే వినియోగించుకున్నాము. ఈ సందర్భంలో మైనింగ్ శాఖ వారు రాయల్టీ చెల్లించాలని నోటీసు ఇచ్చారు. మేము ఆ నోటీసును స్వీకరించి, వాయిదాల ద్వారా చెల్లించేందుకు అనుమతి పొంది, ఆ మేరకు చెల్లింపులు చేసి రసీదులు పొందాము. 2024 ఆగస్టు 8న నా భర్త శ్రీ నారాయణరావు మరణించడంతో, క్రషర్ యూనిట్ను శ్రీ హరి గారికి లీజుకు ఇవ్వడం జరిగింది. ఈ లీజు ఒప్పందానికి సంబంధించిన పత్రాలు మా వద్ద ఉన్నాయి. లీజు ఒప్పందం ప్రకారం, ఆయన ప్రతి నెలా లీజు మొత్తాన్ని మాబ్యాంక్ ఖాతాకు జమ చేస్తూ వస్తున్నారు. దీనికి సంబంధించిన బ్యాంక్ స్టేట్మెంట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారిని అనవసరంగా ఇన్వాల్వ్ చేయడం మాకు ఎంతో బాధ కలిగిస్తోంది. ఈ క్రషర్ వ్యవహారానికి ప్రస్తుత ప్రభుత్వంలోని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికైనా, గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకైనా ఎటువంటి సంబంధం లేదు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం



**హనుమకొండ, పరకాల 21 ఏప్రిల్ (సాక్ష్యం)** దోస్తు ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థుల సౌకర్యార్థం పరకాల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందగోరే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ మల్లయ్య ను మరియు దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ డి సంజయ్ కుమార్ ను 94411 21301, 9573956412 నెంబర్లలో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఏప్రిల్ 15 నుంచి మే 7వ తేదీ వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందుకోసం రూ 200 చెల్లించాలని, ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారని తెలిపారు. మే 14వ తేదీన మొదటి విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని, మే 15 నుంచి మే 25వ తేదీ వరకు రెండవ విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందుకోసం రూ 400 చెల్లించాలని, మే 15 నుండి మే 26 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారని, మే 30వ తేదీన రెండవ విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని, మూడో విడత మే 31 నుంచి జూన్ 15 వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, జూన్ 20వ మూడో విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఈ మూడు విడుతలలో సీట్లు పొందిన విద్యార్థులు అన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### - రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం. సేకరణ లక్ష్యం – జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**కోదాడ ఏప్రిల్ 21,( సాక్ష్యం)** జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమములో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, స్పెషల్ అధికారి పద్మజ, కనగాల నారాయణ, సి ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

– ప్లాస్టాసురుడికి 10 ప్లాస్టిక్ వస్తువులు ఇచ్చి, మొక్కను తీసుకెళ్లండి – కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ "ప్లాస్టాసురుడు"

**హనుమకొండ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీరామ్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ మరియు 104.8 ఎఫ్‌యం వరంగల్ సంయుక్తంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. మడికొండలోని 'ఈనాడు' కార్యాలయంలో నిర్వహించిన అనే థీమ్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలు తమ వద్ద ఉన్న 10 ప్లాస్టిక్ వస్తువులను ప్లాస్టాసురుడికి సమర్పించి, ప్రతిఫలంగా ఒక మొక్కను ఉచితంగా పొందాలి. ఈ వినూత్న పద్ధతి ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంచవచ్చని నిర్వాహకులు తెలిపారు. "పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం శ్రీరామ్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ మరియు 104.8 ఎఫ్‌యం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, మొక్కలు నాటాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈనాడు ప్రతినిధులు, యూనివర్సిటీ సభ్యులు, 104.8 ఎఫ్‌యం టీమ్ మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయి

– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హనుమకొండ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** పోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలుకూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్, జనగామ ఏ.ఎస్పీగాలు పనిచేస్తూ పరిపాలన విభాగం అదనపు ఎస్పీలుగా పదోన్నతులపై బదిలీపై వెళ్తున్న ఏ.ఎస్పీలు, శుభం ప్రకాష్, చేతన్ నితిన్‌లను మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. అనంతరం వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన డిసిపిలు, ఎసిపిలు, ఇతర పోలీస్ అధికారులు బదిలీపై వెళ్తున్న ఇరువురు ఏ.ఎస్పీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతిపై బదిలీపై వెళు తున్న ఇరువురు అధికారులకు అభినందనలు తెలియజేస్తూ ఇరువురు అధికారులు అప్పగించిన పనులు సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, నేరాల నియంత్రణలో వారి ప్రత్యేకత చాటుకున్నారని, అదే విధంగా శాంతి భద్రత విషయంలో ఇరువురు అధికారులు సంబందిత అధికారుల సమన్వయంతో పనిచేస్తు చక్కటి ఫలితాలను రాబట్టగలిగారని, అదే విధంగా వీరు తీసుకున్న నిర్ణయాలతో ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, ప్రజల అభిమానాన్ని సంపాదించారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు అంకిత్‌కుమార్, రాజమహేంద్రనాయక్, ధార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత డివిజన్లకు చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# చదువులో రాణిస్తేనే సమాజంలో మంచి భవిష్యత్తు ఉంటుంది

– మండల విద్యాధికారి గురువారావు, సీఐ మన్మధ కుమార్


















**చౌటుప్పల్ ఏప్రిల్ 21 (సాక్ష్యం)** చదువులో రాణిస్తేనే సమాజంలో మంచి భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి గురువా రావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ట్రినిటీ హై స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాధికారి గురువారం సిఐ మన్మధ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనోవికాసం అభివృద్ధికి ఇలాంటి ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఇష్టపడి చదవాలని కోరారు. అలాగే ట్రినిటీ హైస్కూల్ యజమాన్యం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ మరియు విద్యార్థులకు సమాజంలో ఎలా ఉండాలో సూచనలు చేస్తూ విద్యార్థి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్యా రాజు, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల చర్చలు విఫలం

బస్సులు బంద్.. అర్ధరాత్రి నుంచి సమ్మె సైరన్..



**హైదరాబాద్ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** తెలంగాణ ప్రభుత్వంతో ఆర్టీసీ కార్మిక సంఘాలు జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ సమ్మె సైరన్ మోగించనుంది. ఆర్టీసీ కార్మికుల సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు బంద్ కానున్నాయి. ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి.. చర్చలకు ఆహ్వానించినా.. అవి విఫలం కావడంతో కార్మికులు సమ్మె బాట పట్టారు. సమస్యల పరిష్కారానికి కమిటీ సమయం అడగడంతో సమ్మెకు వెళ్లేందుకు కార్మిక సంఘాలు మొగ్గుచూపాయి. రాష్ట్రంలో బస్సు చక్రం అర్ధరాత్రి నుంచి ఆగిపోనుంది. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ సమ్మె నోటీసు ఇచ్చిన టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ.. సాయంత్రం నుంచి చర్చలు జరపగా.. అవి ఎట్టకేలకు విఫలంగానే ముగిశాయి. దీంతో ముందుగా ప్రకటించిన ప్రకారం ఈనెల 22వ తేదీ నుంచి సమ్మెకు దిగనున్నారు. టీజీఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వ కమిటీ జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో.. కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో రేపు ఉదయం నుంచి రాష్ట్రంలోని వేలాది బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. తమ 32 ప్రధాన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడంతో కార్మిక నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హుటాహుటిన ముగ్గురు అధికారులతో కూడిన ఒక హై లెవల్ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ.. ఫలితం రాలేదు. డిమాండ్లను నెరవేర్చకుండా మరికొంత కాలం కాలయాపన చేసేందుకే కమిటీ ఏర్పాటు చేశారని.. జేఏసీ చైర్మన్ ఈదూరు వెంకన్న, జేఏసీ నేత థామస్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అయితే కార్మికులు చెబుతున్న సమస్యలు, డిమాండ్లను పరిష్కరించేందుకు 4 వారాల సమయం కావాలని కమిటీ పేర్కొంది. కానీ అందుకు కార్మిక సంఘాల నేతలు నిరాకరించారు. ఇప్పుడు చెప్పిన సమస్యలు, లేవనెత్తిన డిమాండ్లు కొత్తవేమీ కాదని.. గతం నుంచి చెబుతున్నవేనని వెల్లడించారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయాలని తాము కోరుతున్నట్లు కార్మిక జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఇక ఆర్టీసీ సమ్మె ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోనున్నాయి. దీంతో నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దాదాపు లక్షలాది మంది ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పేలా లేవు. ఆర్టీసీ సమ్మెను అదునుగా చేసుకుని.. ప్రైవేటు వాహనాలు, ఆటోలు భారీగా దోచుకునే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# జగద్గిరిగుట్ట ఆలయ కోనేరు కాపాడిన హైడ్రా

పూజారి 22 ఏళ్ల పోరాటానికి దక్కిన ఫలితం



**హైదరాబాద్ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** ఆలయ కోనేరు ఆక్రమణకు గురవుతోందని.. ఓ పూజారి ఆవేదన వ్యక్తం చేస్తున్న వీడియో ఇటీవల నెట్టింట వైరల్ కావడం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే ఈ వీడియో కాస్తా.. హైడ్రా అధికారుల వద్దకు చేరింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు.. ఆ కోనేరుకు పునర్వైభవం కల్పించారు. అందులో ఉన్న చెత్త, మట్టిని తొలగించి.. తిరిగి కోనేరుగా మార్చేశారు. దీంతో 2 దశాబ్దాలకు పైగా తన పోరాటానికి ఇప్పుడు మోక్షం లభించిందని పూజారి ఆనందం వ్యక్తం చేశాడు. జగద్గిరిగుట్టలో పలు ఆలయాలన్నీ కలిసి ఉండే ప్రాంతంలో ఉన్న కోనేరు ఆక్రమణకు గురైంది. అందులో మట్టి పోసి వాహనాల పార్కింగ్‌కు ఉపయోగించుకుంటున్నారు. అయితే ఆ ఆలయ పూజారి గత 22 ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఆలయ పూజారి రోదిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రంగంలోకి దిగిన హైడ్రా.. అక్కడి ఆక్రమణలను తొలగించింది. కోనేరు పూడిక తీయించి.. దాన్ని పునరుద్ధరించింది. దీంతో ఆ ఆలయ పూజారి హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు. తాను 22 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశాడు. జగద్గిరిగుట్టలో అనేక దేవాలయాలు ఒకే చోట కొలువై ఉండటం విశేషం. అయితే ఆ ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేరు (గుండం) కబ్జాకు గురి అవుతోందని గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి ఏడుస్తూ, వేడుకున్న వీడియో వైరల్ కావడం తీవ్ర దుమారం రేపింది. ఆ కోనేరును కాపాడాలని విజ్ఞప్తి చేశాడు. ఈ క్రమంలోనే ఆ వీడియోను చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ .. జగద్గిరిగుట్ట ఆలయ కోనేరును పరిరక్షించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మంగళవారం రోజున కోనేరులో ఉన్న ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. ఆ కోనేరులో పేరుకుపోయిన పూడికను తీసివేశారు. దాదాపు 26 ట్రక్కుల నిర్మాణ వ్యర్థాలు, చెత్త, చెదారాన్ని తొలగించేసి.. కోనేరుకు సరికొత్త రూపును తీసుకువచ్చారు. ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న కోనేరును స్థానికులు ఆక్రమించేసి.. దాన్ని మట్టితో నింపారు. ఇక వాహనాల పార్కింగ్ కోసం వారు ఆ కోనేరు ఉన్న ప్రాంతాన్ని ఉపయోగించుకోవడం గమనార్హం. ఈ క్రమంలోనే మొత్తం కోనేరునే కబ్జా చేయాలని స్థానికులు చేసిన ప్రయత్నాలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. కోనేరులో పూడిక తీసిన హైడ్రా అధికారులు.. దాన్ని పునరుద్ధరించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. హైడ్రా అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంతో ఆలయ పూజారి, భక్తులతోపాటు స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేశారు. కబ్జాలను విడిపించడంలో హైడ్రా అధికారులు చేపడుతున్న చర్యలను అభినందించారు. ఈ సందర్భంగా తన 22 ఏళ్ల పోరాటం ఇప్పుడు ఫలించిందని గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి వెల్లడించారు. కోనేరును చూడకుండానే తాను కన్నుమూస్తానేమో అని ఇన్నేళ్లు భయపడినట్లు చెప్పారు. ప్రస్తుతం హైడ్రా అధికారుల రూపంలో ఆ దేవుడే.. కోనేరు పరిరక్షణకు చర్యలను చేపట్టారని తెలిపారు. కబ్జాలను తొలగించిన హైడ్రా అధికారులకు.. ఈ వ్యవస్థను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి పూజారి ధన్యవాదాలు చెప్పారు. జగద్గిరిగుట్టలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, హనుమాన్ ఆలయం, జగద్గిరిగుట్ట గోవిందరాజుల స్వామి దేవాలయం, పోచమ్మ ఆలయం, శ్రీ వాసవి కనకపరమేశ్వరి ఆలయం, శ్రీ నల్ల పోచమ్మ ఆలయం, శివాలయం, పరశురామాలయం, అయ్యప్పస్వామి ఆలయం ఇలా చాలా మంది దేవ, దేవతలు కొలువై ఉండటం గమనార్హం.

# 350 రేషన్ కార్డులకు ఒక దుకాణం

– పారదర్శకతతో సరుకుల పంపిణీ జరగాలి: ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య




**వరంగల్ 21 ఏప్రిల్ (సాక్ష్యం)** మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ముఖ్య అతిథిగా పాల్గొనగా, చైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షత వహించగా, వైస్ చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్ (సీఎస్) సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మెంబర్, కన్వీనర్‌లుగా ఆర్డిఓ వరంగల్, నర్సంపేట, అలాగే కన్వీనర్‌గా డీసీఎస్ఓ పాల్గొన్నారు. మెంబర్లుగా సీఈఓ జెడ్పి, డీఆర్‌డీఓ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారీ, డీఈఓ, డీటిడబ్ల్యుఓ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, డీఎల్ఎంఓ, డీఎంసీఎస్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు, ఎఫ్‌పీఎస్ డీలర్లు, ఎంఆర్‌పీఎస్ మహిళా అధ్యక్షురాలు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో పలు సంక్షేమ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, పారదర్శకత, అలాగే లబ్ధిదారులకు ప్రతి నెల అందిస్తున్న రేషన్ సేవలపై సమగ్రంగా చర్చించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మాట్లాడుతూ.. జిల్లాలో జనాభా ప్రాతిపదికన 2025 సంవత్సరంలో 2,66,661 రేషన్ కార్డులు ఉండగా, 2026 సంవత్సరంలో 2,93,824 రేషన్ కార్డులు ఉన్నాయని, గత సంవత్సరంతో పోల్చితే 27,163 కార్డులు పెరిగినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ, ప్రతి 350 రేషన్ కార్డులకు ఒక రేషన్ దుకాణం ఏర్పాటు చేసినట్లు పేర్కొని, జనాభా ప్రాతిపదికన అవసరమైతే అదనపు రేషన్ దుకాణాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ జరుగుతుండగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా 2 కిలోలు పెంచి 8 కిలోలుగా పంపిణీ చేయాలనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వరంగల్ సుమ, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీసీఓ నీరజ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొనసాగుతోన్న సన్‌రైజర్స్ హైదరాబాద్

# జైత్రయాత్ర

### వరుసగా మూడు మ్యాచ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ విజయం

### సమష్టిగా రాణించిన సన్‌రైజర్స్ హైదరాబాద్

### 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ విజయం సాధించింది. మంగళవారం ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగితే.. బౌలింగ్‌లో ఎషాన్ మలింగా(4/32) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 242 పరుగుల భారీ స్కోర్ చేసింది. అభిషేక్ శర్మ(68 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్సలతో 135 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. ట్రావిస్ హెడ్(26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 37), ఇషాన్ కిషన్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 25), హెన్రిచ్ క్లాసెన్(13 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలతో 37 నాటౌట్) దూకుడుగా ఆడారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే ఒక వికెట్ తీయగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులే చేసి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. నితీష్



రాణా(30 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సలతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(23 బంతుల్లో ఫోర్, 3 సిక్సలతో 37), సమీర్ రిజ్వీ(28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 41) పర్వాలేదనిపించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఎషాన్ మలింగా నాలుగు వికెట్లు తీయగా.. హర్ష్ దూబే(3/12) మూడు వికెట్లు పడగొట్టాడు. దిల్షాన్ మదుషంక, సకీబ్ హుస్సేన్ తలో వికెట్ తీసారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇది హ్యాట్రిక్ విజయం కాగా.. ఢిల్లీ క్యాపిటల్స్‌కు మూడో పరాజయం. 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో ఆరెంజ్ ఆర్మీ పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసంతో ఈ మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ముద్దుగా పులి అని పిలుచుకునే అభిషేక్ అజేయ శతకంతో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. 20 ఓవర్ల పాటు క్రీజులో ఉండటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 242 పరుగులు చేసింది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై భారీ స్కోర్ చేయడంతో ఢిల్లీ క్యాపిటల్స్ చేతులెత్తేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కట్టుదిట్టమైన బౌలింగ్ మధ్య దూకుడుగా ఆడాలనే ఆరాటంతో వరుసగా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు.

## ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు

వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిపించిన యువ పేసర్ ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు వేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో రెండు మార్పులతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ప్రఫుల్ హింగే, లివింగ్ స్టోన్‌లను తుది జట్టు నుంచి తప్పించి ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్‌లో చేర్చింది. పిచ్ స్పిన్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ తెలిపాడు. ఎక్కువ స్పిన్ ఆప్షన్స్ కోసం ప్రఫుల్ హింగేను పక్కనపెట్టామని చెప్పాడు. దిల్షాన్ మదుషంక తుది జట్టులోకి వచ్చాడని ఇషాన్ కిషన్ తెలిపాడు. అయితే ప్రఫుల్ హింగే, మదుషంకలో ఒకరే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడుతారని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్.. గత మ్యాచ్‌లతో పోల్చితే ఇది భిన్నమైన వికెట్ అని తెలిపాడు. 'ఈ పిచ్‌పై ఇప్పుడే ఒక నిర్ణయానికి రాలేం. ఎందుకంటే గత కొన్ని మ్యాచ్‌ల్లో మేం ఆడిన వికెట్ లాగా ఇది లేదు. పిచ్ కండిషన్స్ బట్టి ఆడాల్సి ఉంది. ఈ రోజు మా తుది జట్టులో కొన్ని మార్పులు ఉన్నాయి, మధుషంక బరిలోకి దిగుతుండగా.. ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఈ విషయంపై నాకు క్లారిటీ లేదు. హర్ష్‌దూబే తిరిగి జట్టులోకి వచ్చాడు. ఎందుకంటే ఇది కొంచెం స్లో ట్రాక్. వికెట్లు తీయడానికి మాకు స్పిన్ ఆప్షన్ ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నాం. మా కుర్రాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఫలితాలను చూసి ఈ మాట చెప్పడం లేదు. మా ప్రణాళికలను వారు అమలు చేస్తున్న విధానం, వారి మనస్థత్వం చూసి ఈ మాట అంటున్నా. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ విషయంలో తమకు అదృష్టం కలిసి వస్తుందన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 100 మ్యాచ్‌లు ఆడుతానని అనుకోలేదని, ఈ రోజు విజయం దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నానని వెల్లడించాడు. తమ తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన అక్షర్ పటేల్.. ఆకీబ్ స్థానంలో నితీష్ రాణా బరిలోకి దిగుతున్నాడని తెలిపాడు.





## చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ

ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్ర గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది.ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది.ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

## చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి

**బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా**

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది. యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ప్రేమ, అంకితభావం, ఆరాధన నాకు చాలా ఇష్టం. నా భాగస్వామి నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నాపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు,నన్ను కేర్ చేసే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను. 'అని షెఫాలీ బగ్గా చెప్పుకొచ్చింది. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న షెఫాలీ.. త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.



## క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం

క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది. కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి. కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖోసా కీలక పాత్ర పోషించారని, ఇది కేవలం మ్యాచ్‌లు ఫిక్స్ చేసి డబ్బు సంపాదించడానికే అని కొందరు బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే ఖోసా ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. ఇదంతా తనపై జరుగుతున్న రాజకీయ కుట్ర అని ఆయన వాదిస్తున్నారు. మరోవైపు, మాజీ కోచ్ ఖుర్రం చోహన్ కూడా గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం బోర్డు సభ్యుల నుంచి ఒత్తిడి ఎదుర్కొన్నట్లు పేర్కొనడం సంచలనం రేపుతోంది. కెనడా ప్రభుత్వం ఇప్పటికే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఒక ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. సౌత్ ఏషియన్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా అక్కడ హత్యలు, వసూళ్లు, కాల్పులకు తెగబడుతోంది. ఇప్పుడు వీరి దృష్టి క్రికెట్‌పై పడటం ఆటగాళ్ల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇస్తే తప్ప, ఇది ఎంత దూరం విస్తరించిందో తెలియదు. ప్రస్తుతానికైతే వరల్డ్ కప్ వేదికగా జరుగుతున్న ఈ పరిణామాలు క్రికెట్ పరువును గంగలో కలిపేలా ఉన్నాయి.



## నిమ్మకాయ మంత్రం వెనుక అసలు రహస్యం!?

ఐపీఎల్ మ్యాచ్ లు జరుగుతున్నప్పుడు తరచుగా వింత సంఘటనలు జరుగుతుంటాయి. ఇటీవల సీఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ అభిమాని చేసిన 'ఫన్నీ బ్లాక్ మ్యాజిక్' సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఆ క్షణంలో ఏం జరిగిందో.. దాని వెనుక ఉన్న కథేమిటో ఆ వ్యక్తే స్వయంగా వివరణ ఇచ్చాడు.



హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఓ యువకుడు గ్యాలరీలో కూర్చుని చేతిలో నిమ్మకాయ పట్టుకుని వింతగా మంత్రాలు చదువుతున్నట్లు యాక్టింగ్ చేశాడు. యాదృచ్ఛికంగా ఆ వ్యక్తి అలా చేయగానే మైదానంలో వికెట్ పడటంతో నెటిజన్లు దాన్ని చేతబడి అంటూ సరదాగా ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. టీవీ కెమెరాలు కూడా ఆ దృశ్యాన్ని బంధించడంతో ఆ వ్యక్తి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోయాడు. ఈ ఘటనపై స్పందించిన ఆ యువకుడు (సన్నీ), తనకు చేతబడులు లేదా మంత్రాలు ఏమీ తెలియవని స్పష్టం చేశాడు. అసలు విషయం ఏమిటంటే.. ఆ రోజు సన్నీకి వాంతులు అయ్యేలా అనిపించడంతో, ఉపశమనం కోసం తనతో పాటు ఓ నిమ్మకాయను స్టేడియంలోకి తీసుకెళ్లాడు. మ్యాచ్ ఉత్కంఠగా సాగుతున్న సమయంలో సరదాగా చేతిలోని నిమ్మకాయతో ఏదో చేస్తున్నట్లు నటించానని ఆయన తెలిపాడు. ఆ సమయంలో తన మనసులో "మ్యాచ్ అయిపోయాక బిర్యానీ తినాలి.. రేపు ఏం పనులు ఉన్నాయి?" అనే సాధారణ ఆలోచనలు ఉన్నాయే తప్ప మంత్రాలు కావని నవ్వుతూ చెప్పారు. తాను అలా యాక్షన్ చేయగానే మైదానంలో వికెట్ పడటం చూసి తనే స్వయంగా షాక్ అయ్యానని.. అది కేవలం ఒక కాకతాళీయం మాత్రమేనని సన్నీ వివరించాడు.

# దర్శకులు కౌశిక్ పెగల్లపాటి, మురళీకాంత్ దేవసోత్ చేతుల మీదగా "సూర్య బి పాజిటివ్" చిత్ర టీజర్ లాంచ్

కాళీ క్రాఫ్ట్స్, నిర్మలం డ్రామాస్ బ్యానర్స్ పై సుబ్బా మాధవరపు రచనా దర్శకత్వంలో అరుణ్ కుమార్ పర్వతనేని డిఓపిగా గ్యాని సంగీతాన్ని అందించిన చిత్రం సూర్య బి పాజిటివ్. చరణ్ పీసర్ల హీరోగా, యానీ డయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్స్ గా రోహిత్ సత్యన్, సుజాత దీక్షిత్, చంద్ర గౌతమ్, సత్య, సురభి లలిత, గీతన్ సాయి తేజ తదితరులు కీలకపాత్రను పోషించిన ఈ చిత్రానికి మురళీకృష్ణ మన్యం ఎడిటర్ గా పని చేయగా రాంబాబు గోసాల లిరిక్స్ అందించారు. బ్రిజేష్ తంగి, చరణ్ పీసర్ల చిత్ర డైలాగులు లిఖించారు. దండోరా చిత్ర దర్శకుడు మురళికాంత్ దేవసోత్, కిష్కింధపురి చిత్ర దర్శకులు కౌశిక్ పెగల్లపాటి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమం వారి చేతుల మీదుగా "సూర్య బి పాజిటివ్" అనే ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నటుడు బలగం సత్యా మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నన్ను సంప్రదించి నాకోసం నా వరకు రావడం నన్ను ఆశ్చర్యపరిచింది. నాపై నమ్మకంతో నాతో సరికొత్త క్యారెక్టర్ చేయించిన ఆ వ్యక్తి ఈ సినిమా హీరో చరణ్. నాతో చాలా బాగా నటించేలా చేశారు. చాలా మంచి సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది, అందరూ ఈ సినిమాను ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు రోహిత్ సత్యన్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కౌశిక్ పెగల్లపాటి గారికి, మురళీకాంత్ దేవసోత్ గారికి నా ధన్యవాదాలు. నేను 2017 నుండి చిత్ర పరిశ్రమలో పాత్రలు చేస్తూ ఉన్నాను. కాని ఈరోజు ఈ సినిమా వల్ల తొలిసారి స్టేజ్ పై మాట్లాడుతున్నాను. నాకు వచ్చిన ప్రతి కష్టాన్ని దాటుకుని ఇక్కడ వరకు వచ్చాను. నా వయసుకు మించిన క్యారెక్టర్ నాతో దర్శకులు చేయించారు, అది నాకు ఛాలెంజ్ గా నిలిచింది. ఆయన కొన్ని కారణాల వల్ల అమెరికాలో ఉన్నారు. ఈ సినిమాలో ప్రతిదీ కొత్తగా ఉంటుంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ సినిమాను థియేటర్లో ఎక్స్పీరియన్స్ చేయాలి. తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఎప్పుడూ ప్రోత్సప్రోత్సహిస్తూనే ఉంటారు, మా సినిమాను ప్రోత్సహిస్తారు అని కోరుకుంటున్నాను" అన్నారు. నటి సుజాత మాట్లాడుతూ... "సూర్య బి పాజిటివ్ చిత్ర తొలి వేడుకకు ముఖ్య అతిథులుగా వచ్చిన ఇద్దరు దర్శకులకు ధన్యవాదాలు. సాధారణంగా నేను చాలా గట్టిగా మాట్లాడే మనిషిని, కానీ ఈ చిత్రంలో నా పాత్ర చాలా సైలెంట్. నేను ఇప్పటి వరకు నటించిన పాత్రలలో ఎక్కువ డైలాగులు ఉండేవి కాని ఈ సినిమాలో నా కళ్ళతో నటించేలా చేశారు. నా పాత్రకు, నాకు పూర్తిగా వ్యతిరేకం. సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డారు. సినిమా టీజర్ చాలా బావుంది. సినిమాలో చరణ్ చాలా బాగా నటించారు. మన చుట్టు పక్కల ప్రాంతాలలో మనం చూసే ఒక సాధారణ కథను సినిమాగా మీ ముందుకు తీసుకుని రాబోతున్నాము" అన్నారు. నటి దివ్య విశ్వకర్మ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. నేను ఈ రోజు ఒక తెలుగు సినిమాలో నటించి ఈ స్టేజిపై నిలబడడం అనేది ప్రత్యేకంగా అనిపిస్తుంది. నా భాష కానప్పటికీ నన్ను ఆదరించి, నాకు అవకాశం ఇచ్చినందుకుగాను ఆనందంతో పొంగిపోతున్నాను. నన్ను నమ్మి నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాతో నటించిన నటీనటులు, టెక్నికల్ టీం నాకు చాలా సాయం చేశారు" అన్నారు. నటి యానీ డయానా మాట్లాడుతూ... "మా టీజర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు, మీడియా వారికి థాంక్స్. మా దర్శకునికి, నటినటులకు, సాంకేతిక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా చిత్ర టీజర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇది నా తొలి సినిమా. అందరూ మమ్మల్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు చరణ్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఒక కొత్త సినిమా చేసేటప్పుడు ఆ సినిమా వెనుక ఎంత కష్టం ఉంటుందో తెలిసి, ఇప్పుడు మంచి స్థాయిలో ఉన్నప్పటికీ ఆ కష్టాన్ని మర్చిపోకుండా మరొక కొత్త సినిమా వస్తున్నప్పుడు వారిని ప్రోత్సహించే దశగా మా సినిమాకు సపోర్టుగా వచ్చిన దర్శకులు కౌశిక్ పెగల్లపాటి గారికి, మురళీకాంత్ దేవసోత్ గారికి రుణపడి ఉంటాను. మా దర్శకులు అమెరికాలో ఉంటారు. ఈ సినిమా దర్శకత్వం చేసేటప్పుడు అక్కడ ఉద్యోగాన్ని అలాగే ఇక్కడే సినిమాను పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి చేశారు. మా నిర్మాత ఆయన ఎన్ని సంవత్సరాల కష్టాన్ని మాపై నమ్మకంతో ఈ సినిమాపై పెట్టారు. నా పేరు చరణ్, నేను ఒక నటుడుని. నన్ను నేను ప్రేక్షకులకు పరిచయం చేసుకుంటున్నాను. మా సినిమా టీజర్ మీకు నచ్చుతుంది. నటుడిగా గుర్తింపు పొందాలంటే అర్హత ఉండాలని నేను భావిస్తున్నాను. గతంలో ఎంతో పెద్దవారికి అటువంటి అర్హతను ప్రేక్షకులు ఇచ్చారు. నేను ఆ అర్హతను అడుగుతున్నాను. నేను ఇప్పటికి మూడు సినిమాలలో చేశా, కొన్ని అనివార్య కారణాల వలన ఆ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాలేదు. ఇది నాలుగవ సినిమా, ఈ సినిమా ద్వారా నన్ను ప్రేక్షకులు అభినందిస్తారని కోరుకుంటున్నాను. నేను ఎప్పటికీ ఆగిపోను, ముందుకు వెళ్ళిపోతాను. నన్ను అవమానించిన పర్లేదు, భవిష్యత్తులో సత్కారంగా మారుతుందని నమ్ముతున్నాను. నాకు నటుడిగా అర్హత ఇవ్వమని మరోసారి కోరుకుంటున్నాను" అన్నారు. లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ... "ఈ సినిమాకు నేను పాటల రాయడానికి గల కారణం సంగీత దర్శకులు గ్యాని. ఈ సినిమాలో పాటలకు మంచి ట్యూన్స్ అందించారు. ఈ సినిమా కోసం చరణ్ చాలా కష్టపడ్డారు, మంచి హీరోగా తెలుగు చిత్ర పరిశ్రమంలో నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. దర్శకులు ఎప్పటికప్పుడు టచ్ లో ఉంటూ నాకు ఇన్పుట్స్ ఇవ్వడంతో పాటలు చాలా బాగా వచ్చాయి. పాటలు త్వరలో రాబోతున్నాయి, సినిమాను కూడా మంచి హిట్ చేస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. దండోరా చిత్ర దర్శకులు మురళికాంత్ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ముందుగా నన్ను ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు వచ్చినప్పుడు వీరు చేసిన కష్టం గురించి తెలుసుకున్నాను. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఒక సినిమా చేయడం చాలా కష్టమైన విషయం. నేను నా సినిమా చేసేప్పుడు అవి అన్నీ చూసాను. ప్రేక్షకులు అంతా సినిమాను ఓటీటీలో మంచి ప్రేక్షకుల అభిమానం సంపాదించింది. ఈ చిత్రంలో నటించిన రోహిత్ సత్యన్ గారిని చూసి ఆశ్చర్యపోయాను. చిత్ర బృందం చిన్న విషయాలు కూడా చాలా స్పష్టంగా గుర్తుండిపోయేలా చేశారు. సినిమాలో అవకాశం వచ్చిన మొదటిసారి ఆ అవకాశం ఒక్కసారే వస్తుంది అని అర్థమైన రోజున సినిమా బాగా చేస్తారు. సుబ్బ మాధవరపు గారు అమెరికాలో ఉద్యోగం చేస్తూ ఇక్కడికి వచ్చి సినిమా చేశారు. అలా చేయడం నావల్ల కాలేదు, దానికి నేను ఆయనను అభినందిస్తున్నాను. డీఓపీ విజువల్స్ బావున్నాయి. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. కిష్కిందపురి చిత్ర దర్శకులు కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ సినిమా టీజర్ చూసినప్పుడు నాకు చాలా ప్రత్యేకంగా అనిపించింది. కట్ చేసిన విధానం అద్భుతంగా ఉంది. నేను ఈ కార్యక్రమానికి రావడానికి ముఖ్య కారణం మురళి గారు నా సీనియర్, అలాగే చరణ్ నా జూనియర్. మేమంతా ఒకటే కాలేజీ నుండి వచ్చాము. ప్రేక్షకులకు కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుంది. హీరో అవ్వడం అంత సులువు కాదు, ప్రేక్షకులు వారిని హీరోల చూసుకోవాలి. వారికి ఉన్న కష్టాలు మర్చిపోయి సినిమాలో హీరో గెలిచినప్పుడు తామే గెలిచినట్లు ఫీల్ అవ్వాలి. తెరపై చరణ్ గెలుపును చూసి ప్రేక్షకులు గెలిచినట్లు ఫీల్ అవ్వాలని కోరుకుంటున్నాను. షార్ట్ ఫిలిమ్స్ చేస్తున్న రోజుల్లో నా సీనియర్ మురళి అన్న, రమణ అన్న, విజయ్ అన్న చాలా నేర్పించారు. అమెరికా నుండి వచ్చి ఆరు నెలల్లో సినిమా పూర్తి చేసుకుని వెళ్లారు అంటే నేను నమ్మలేకపోతున్నాను. రోహిత్ సత్య గారి పాత్ర చాలా బాగా అనిపించింది. సినిమా ప్రేక్షకుల ముందుకు వెళ్లేందుకు సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.





## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బుచ్చి బాబు సానా 'పెద్ది' 6 రోజుల్లో పూర్తి కానున్న షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ప్రమోషనల్ కంటెంట్ తో మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా సంచలనం సృష్టించాయి. రెండు గ్లింప్స్‌లలో రామ్ చరణ్ డిఫరెంట్ అవతార్స్ లో కనిపించి మెస్మరైజ్ చేశారు. ముఖ్యంగా రామ్ చరణ్ బర్త్ స్పెషల్ గా విడుదలైన గ్లింప్స్ ఎక్స్ ట్రార్డినరీ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'పెద్ది' సినిమా షూటింగ్ ఇంకో 6 రోజుల్లో పూర్తవనుంది. షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ జరుగుతున్నాయి. ఎలాంటి కాంప్రమైజ్ కాకుండా అత్యుత్తమంగా సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాడమే లక్ష్యంగా మేకర్స్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో థియేటర్లలో విడుదల కానుంది. సెట్స్ నుంచి విడుదలైన కొత్త స్టిల్స్‌లో షూటింగ్ స్పాట్‌లోని పాజిటివ్ ఎనర్జీ కనిపిస్తోంది. దర్శకుడు బుచ్చి బాబు సానాతో కలిసి రామ్ చరణ్ ఆనందంగా కనిపిస్తూ, షూట్ వాతావరణాన్ని తెలియజేస్తున్నారు. చరణ్ లుక్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. పొడవాటి జుట్టు, గడ్డం, స్టైలిష్ షేడ్స్‌తో రగ్గడ్ అవతార్‌లో కనిపించడం పాత్రలో ఇంటెన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి అద్భుతమైన తారాగణం కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీని, ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని అందించగా, నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.

## చివరి దశలో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పురుష:' పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు

సరస్వతి బత్తుల సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'పురుష:'. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ బత్తుల తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ



మూవీకి వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ బత్తుల, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనంత్ శ్రీరామ్, వెన్నెల కిషోర్ పాత్రలు హైలెట్ కానున్నాయని సమాచారం. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్, గ్లింప్స్ అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని అమాంతం పెంచేశాయి.

అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇప్పటికే బయటకు వచ్చిన కంటెంట్ ట్రేడ్ వర్గాల్లో హైప్‌ను క్రియేట్ చేసింది. పాటలు అయితే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. సమ్మర్ కానుకగా ఈ సినిమాని మే నెలలో రిలీజ్ చేయాలని ప్లాన్స్ చేస్తున్నారు. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ కామెడీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా 'పురుష:' రూపొందుతోంది. ఈ మూవీకి శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు. సతీష్ ముత్యాల కెమెరామెన్‌గా, కోటి ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

## 'పరమపద సోపానం' ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు

అర్జున్ అంబటి హీరోగా 'గణపర్తి శ్వేత' సమర్పణలో 'స్వయంభూ క్రియేషన్స్' బ్యానర్‌పై గణపర్తి నారాయణరావు నిర్మించిన చిత్రం 'పరమపద సోపానం'. ఈ



చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందిస్తూ నాగ శివ దర్శకత్వం వహించారు. తేలప్రోలు ప్రసన్న మరో నిర్మాత కాగా... పులగం సుప్రియ కూడా సహ నిర్మాతగా వ్యవహరించారు. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథా నాయికగా నటించింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 24న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, వీర శంకర్, సముద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో.. ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ..''ప్రసన్న ఈ 'పరమపద సోపానం' చిత్రం గురించి నాకు చెప్పారు. డైరెక్షన్ డిపార్ట్మెంట్‌లో జాయిన్ అవుతానని ప్రసన్న నా దగ్గరకు వచ్చాడు. ఓ మూవీకి కూడా పని చేశాడు. దర్శకుడిగా కంటే ప్రొడక్షన్ సైడ్ వెళ్తే, ప్రొడక్షన్ మేనేజర్‌గా వెళ్తే బాగుంటుందని సలహా ఇచ్చాను. ఇప్పుడు మంచి స్థాయిలోకి వచ్చాడు. ఈ చిత్రంతో కొత్త వారు తెరకు పరిచయం కాబోతోన్నారు. నాగ శివ గారికి మంచి విజయం దక్కాలి. అర్జున్, జెన్నీఫర్‌లకు మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రముఖ దర్శకులు సముద్ర మాట్లాడుతూ .. 'అచ్చ తెలుగులో 'పరమపద సోపానం' అని టైటిల్ పెట్టారు. ప్రసన్నతో నాకెన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. నాగ శివ తీసిన ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. అర్జున్ లుక్స్, యాక్టింగ్ అద్భుతంగా ఉంటుంది. అర్జున్ పెద్ద హీరో అవుతాడు. జెన్నీఫర్‌కి తెలుగులో మంచి భవిష్యత్తు ఉండాలి. దేవ్ గారు మంచి సంగీతాన్ని అందించారు. ఈ సినిమా జనాలు ఆదరించి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రముఖ దర్శకులు వీర శంకర్ మాట్లాడుతూ .. 'పూరి గారి వద్ద పని చేయడం వల్ల శివకి సహనం ఎక్కువగా వచ్చినట్టుంది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా సినిమాని ఇక్కడి వరకు తీసుకు వచ్చారు. ఫైనాన్షియల్ పరంగా నిర్మాతలు ఎప్పుడూ తెలివిగా ప్రవర్తించాలి. శివ తీసిన ఈ సినిమా మంచి విజయం సాధించాలి. అర్జున్ ప్రతీ ఫ్లాట్ ఫాం మీద తన సత్తాను చాటుకుంటూ వస్తున్నారు.

## సరికొత్త మర్డర్ మిస్టరీ కథతో తెరకెక్కించిన "గేదెల రాజు" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది - డైరెక్టర్ చైతన్య మోటూరి

రఘుకుంచే టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'గేదెల రాజు'. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘుకుంచే తో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్వావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి తదితరులు నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. వాణి రవికుమార్ మోటూరి



నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ చైతన్య మోటూరి. – మా స్వస్థలం అమలాపురం. నేను డాక్టర్ కావాలనేది మా కుటుంబ సభ్యుల కోరిక. ఇంటర్ అయ్యాక ఫిజియోథెరపీ చేశాను. ఒక క్లినిక్ ప్రారంభించాను. చదువుల్లో ముందున్నా, సినిమా, సాహిత్యం మీద ఆసక్తి ఉండేది. చిన్నప్పటి నుంచే కథలు, కవిత్వాలు రాసేవాడిని. ఆ ఆసక్తి అలా పెరుగుతూ వచ్చింది. క్లినిక్ నిర్వహిస్తున్నప్పుడే షార్ట్ ఫిలిం క్లబ్ ఏర్పాటు చేసి స్థానికంగా ఆసక్తి ఉన్నవారిని చేర్చుకుంటూ వచ్చాను. అలా నాకంటూ ఒక టీమ్ తయారైంది. అందులో ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ ఉండేవారు. ఇలా కాకినాడలో షార్ట్ ఫిలింస్ చేస్తున్న టైమ్ లో డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మను సంప్రదించాను. ఆయన అమలాపురం, కాకినాడలో కొన్ని ప్లెజెంట్ విజువల్స్ తీసుకురమ్మని చెప్పారు. డ్రోన్ షాట్స్ తో సహా మంచి విజువల్స్ తీసుకెళ్లి చూపించాను. ఆయనకు నచ్చి నన్ను డైరెక్షన్ టీమ్ లోకి ఏడీగా తీసుకున్నారు. అలా చిత్ర పరిశ్రమలో నా జర్నీ మొదలైంది. డియర్ కామ్రేడ్ టైమ్ లో సినిమా వర్క్స్ నేర్చుకున్నాను. ఆ తర్వాత అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు కూడా వర్క్ చేశాను. నేను మూవీ ట్రయల్స్ చేస్తూ ప్రొడ్యూసర్స్ కు కథలు చెప్పేవాడిని. వాళ్లకు నా కథలు నచ్చినా రెండో సినిమా చేద్దామని అనేవారు. మొదటి సినిమా ఎవరో ఒకరు అవకాశం ఇవ్వాలి కదా అనిపించేది. కొంతకాలం అయ్యాక ఇక బయట ప్రొడ్యూసర్స్ తో చాలా టైమ్ పడుతుందని మా నాన్నకు ఫోన్ చేసి నేనే తక్కువ బడ్జెట్ లో సినిమా చేయాలనుకుంటున్నట్లు చెప్పాను. ఆయన ఓకే అన్నారు. అలా గేదెల రాజు సినిమాకు అడుగుపడింది. – మొదట గేదెల రాజు చిత్రాన్ని చిన్న బడ్జెట్ లో చేయాలని అనుకున్నా. అయితే కథ స్పాన్ పెరగడం, ఇంట్రెస్టింగ్ గా స్క్రిప్ట్ రావడంతో కొంత కొంతగా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. లోకల్ గానే సినిమా అంతా చేయాలనుకున్నాం. యారీ కెమెరాలు వాడాం. గెదెల రాజు క్యారెక్టర్ కు మాత్రం నోటెడ్ ఆర్టిస్టును తీసుకోమని దర్శకులు భరత్ కమ్మ, దుశ్యంత్ సలహా ఇచ్చారు. అలా మా సెర్చింగ్ రఘు కుంచె గారి దగ్గరకు వచ్చింది. అప్పటికి మ్యూజిక్ డైరెక్టర్ , గేదెల రాజు క్యారెక్టర్ కోసం ఎవర్నీ తీసుకోలేదు. రఘు కుంచె గారితో కథా చర్చలు చేశాక ఆయనలోని సింప్లిసిటీ నచ్చింది. పలాస లాంటి చిత్రాలు నేను చూశాను. గేదెల రాజు అనే రౌడీ షీటర్ క్యారెక్టర్ కు రఘు కుంచె గారు పర్ఫెక్ట్ గా సెట్ అవుతారని అనిపించింది. అలా ఆయన మా మూవీలోకి వచ్చారు. – కాకినాడ పరిసర ప్రాంతాల్లో రౌడీల గురించి నాకు తెలిసిన విషయాలు, స్థానికంగా జరిగిన ఘటనలు..ఇవన్నీ కలిపి ఈ కథ రాసుకున్నాను. ఇది ఏ ఒక్కరి కథ కాదు. నాకు తెలిసిన విషయాలెన్నో ఈ కథగా రాశాను. నేను కొత్త దర్శకుడిని కాబట్టి విలన్ నే మెయిన్ గా పెట్టి సినిమా చేస్తే ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని అనిపించింది. మనం సోషల్ మీడియోలో ఎన్నో క్రైమ్ స్టోరీస్ చూస్తున్నాం, యూట్యూబ్ లో క్రిమినల్స్ ఇంటర్వ్యూస్ చూస్తున్నాం. అలా నేను విన్నవే ఈ కథకు స్ఫూర్తి. డెయిర్ ఫామ్ నడిపే గేదెల రాజు అనే రౌడీ షీటర్ కథ ఇది. మా తాతయ్య రోజూ మహాభారతం చదివి వినిపించేవారు. ఆయన చెప్పిన వాటిలో కనికుడి పాత్ర నాకు గుర్తుండిపోయింది. ధృతరాష్ట్రుడి పక్కనే ఉండే కనికుడు దుర్మార్గుడు. అతని నీతి ఏంటంటే నేనే గొప్ప, ఎదురొచ్చినవాడిని సమయం చూసి దెబ్బకొట్టాలి అనేది. ఇదే కనికనీతి. అడ్డొచ్చినవాడు కొడుకైనా కనికుడు ప్రతీకారం తీర్చుకోకుండా వదిలేవాడు కాదు.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380